Regd No. N· 45 / M· 3289

గోలకొండ పత్రిక

సంవత్సరమునకు	౬-౦-౦
ఆరుమాసములకు	౩-౦-౦
విడిపత్రిక	౦-౧-౦

విదేశములకు

సంవత్సరమునకు	౧౩ షిల్లింగులు
ఆరుమాసములకు	౭ ,,

షరా:— ఆరుమాసముల తక్కువ కాలపు చందాకు పత్రిక పంపబడదు.

గోలకొండపత్రిక

103275

ప్రతి సోమ, గురువారములందు వెలువడు జాతీయపత్రిక

సంపుటము ౧౨ | హైదరాబాదు-దక్కన్ ౬ ఆజూర్ ౧౩౪౭ ఫ. శా.శ. ౧౮౫౯ ఈశ్వరనామ సంవత్సర ఆశ్వయుజ శు.౫ సోమవారము | సంచిక ౯౪

నిజాం రాష్ట్ర ఆదాయ వ్యయ పట్టిక

హైకోర్టులో రాజద్రోహనేరవిచారణ

నిందితుని హైకోర్టులో హాజరుపరచుటకు ఆజ్ఞాపించుట

భువనగిరిలోనే యుండవలెనను నిర్బంధము లేదని ప్రభుత్వ న్యాయవాది వాదించుట

నేడు ౧౧-౩౦ గంటలకు హైకోర్టులో గౌరవనీయులగు నవాబు డాక్టరు నాజరుయార్జంగు బహాదురు, మౌల్వి మీరుఆలంఅలీఖాన్ సా॥ న్యాయమూర్తులసమక్షమమున, గత నెల ౨౭ వ తేదినాడు [illegible] రాజద్రోహనేరారోపింపబడి పోలీసుచే అరెస్టు చేయబడిన బెల్లపుకొండ లింగయ్యగారి పక్షమున జాబితాఫౌజ్దారీ ౫౯౧ దఫా ననుసరించి వెంటనే ఏట్టి నిర్బంధమును లేక స్వాతంత్ర్యము నొసగవలయునని కోరిన (Hebus Corpus) దరఖాస్తు విచారణకు వచ్చెను.

నిందితునిపక్షమున శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారును, ప్రభుత్వపక్షమున శ్రీ దామోదరరెడ్డి బారిస్టరుగారును వాదించిరి.

గౌరవనీయులగు న్యాయమూర్తులు ఇరుపక్షముల వాగ్వివాదములను వినిన పిమ్మట, ఈదరఖాస్తుపై చర్య నడుపుటకుగాను నిందితుడు ౭ అజూరునాడు న్యాయస్థానమునందు ప్రవేశపెట్టబడవలయునని ఆజ్ఞనొసగిరి.

నిందితునిపక్షమున వాదన

నిందితునిపక్షమున శ్రీ బూర్గుల రామకృష్ణారావు బి. ఏ., ఎల్ ఎల్. బి., గారు వాదించుచు యిట్లు నుడివిరి.—

[illegible]

అందుపై వారు ఈఅభియోగమునందు పోలీసువారికి జోక్యము గలిగించుకొనవీలు లేకుండుటచేతను, న్యాయస్థానము వారు అభియోగము నడుపుటకు ప్రభుత్వమువారిఅనుమతి అభించనివీలు లేకుండుటచేతను నిందితుని జిల్లామేజిస్ట్రేటు [illegible]

[illegible]

ప్రతిపక్షవాదన

[illegible]

(తరువాయి ౫ వ పుట ౩ వ కాలము)

సిగరేటు, చక్కెర పరిశ్రమలపై పన్ను విధింపబడెను

ఆదాయము	౮౯౪.౧౭ లక్షలు		పెట్టుబడి వ్యయములు ౧౫ ౫.౭౭ లక్షలు	
వ్యయము	౮౭౬.౫౧ ,,		రైల్వేల విస్తరణకు ౧౦౩.౦౭	,,
మిగులు	౧౭ .౬౬ ,,		భవన నిర్మాణములకు ౨౫. ౦౦	,,
			అప్పాషి ఖర్చులకు ౧౧. ౭౭	,,

నూతన ఆదాయ మార్గములను కనుగొనవలసిన అవసరము

౧౩౪౭ఫ. లీ తో అంతమగు ఆదాయ వ్యయ పట్టిక ప్రకటింపబడినది. ఈ పట్టికలో ౧. రాబోవు సంవత్సరములలో పెరుగుచున్న వ్యయములను పూరించుటకై ప్రభుత్వము వారు నూతన ఆదాయ మార్గములను కనుగొనవలెసి యుండును. ౨. రాబోవు మూడేండ్లలో రైల్వేలమీద, కాగితపు చెలామణిమీద, చక్కెర పరిశ్రమమీద, తపాల శాఖపై ఆదాయము హెచ్చవచ్చును అని సూచింపబడినది.

ఈ సంవత్సరము రైల్వేఆదాయమునందు ౧౫.౭౦ లక్షలును ఆబ్కారిశాఖపై ౧౫లక్షలును, భూమ్యాదాయమునందు ౩.౯ లక్షలును, చక్కెర కర్మాగారము వలన ౩లక్షలును, మోటారు పన్ను విధించుటవలన ౨.౬౦ లక్షలును, టప్పాపై ౧.౮౫ లక్షలును ఆదాయము హెచ్చునని అంచనా వేయబడినది. వ్యయము లలో ౪౮-౧౭ లక్షలు హెచ్చును. ఈ సంవత్సరాంతము వరకు క్షామనిధియందు ౨౮౫. ౨౦ లక్షలు నిలువయుండును. భూమ్యాదాయము నుండి ఈ నిధియందు సంవత్సరమునకు ౧౫ లక్షలు చేర్చబడుచున్నవి. పూర్వమున్న బంగారు గనులలో బంగారు తీయుటకు ౭ లక్షలు ప్రత్యేకింప బడినవి.

పెట్టుబడుల వ్యయములకై ౧౫౫ లక్షల రూపాయీలు ప్రత్యేకింపబడినవి. ఈమొత్తమునుండి అప్పాషికి ౧౧.౭౭లక్షలును, రైల్వేనిర్మాణమునకై ౧౦౩.౦౭ లక్షలును, జిల్లా, నగర విద్యుత్ శక్తి విస్తరణకు ౩.౭౫ లక్షలును. జిల్లానగర టెలిఫోను విస్తరణకై ౨౧వేలును, అధికారుల నివాసగృహముల నిర్మాణమునకై ౧లక్షలును, విశ్వవిద్యాలయ, పోలీసు భవనముల నిర్మాణమునకై ౨౫లక్షలును యొసగబడును

కార్యదర్శుల కార్యాలయ భవన నిర్మాణము

"మన రాష్ట్ర మంతటను సంపూర్ణముగా [illegible]

ఆదాయము

[illegible]

[illegible]

వ్యయము

[illegible]

వివరములు

[illegible]

మేజిలెజి కమిటి

[illegible]

ప్రచురణ శాఖ

[illegible] హెచ్చుదల ప్రచురణశాఖ వలన (ఇన్ఫర్మేషను బ్యూరో) అయినదని తెలియుట వలన విశదమగుచున్నది.

(తరువాయి ౮ వ పుట ౬ వ కాలము)

ప్రభు ప్రశంస

ఆదాయ వ్యయ పట్టిక సంతృప్తికరముగా గలదు. కౌన్సిలు వారి సూచనల ప్రకార మంగీకరింప బడినది. సర్ ఆక్బర్ హైదరీవలన ప్రవేశ పెట్టబడిన ఆర్థిక విభజన సూత్రముల ననుసరించి ఆర్థిక శాఖా మంత్రులగు ఫఖర్ యార్జ గుగారు తయారు చేసిన ఆశాపూరిత ఆదాయవ్యయ పట్టికను గౌరవించుచున్నాను. వారికి, ఆర్థిక శాఖా కార్యదర్శికి నా అభినందనములు తెలుప వలయును.

కార్యదర్శి కార్యాలయ భవన నిర్మాణములు, రాష్ట్రీమం దావలి ప్రదేశములతో మన టెలిఫోనును కలుపుట, పూర్వపు ఆదాయవ్యయ పట్టికల అంగీకరించునపుడు గమనించుటకు వివరింపబడిన యితర విషయములు [illegible]

జగద్గురు శంకరాచార్యుల హిందూధర్మ ప్రవచనము

ఆంగ్లస్త్రీ హిందూమతము స్వీకరించుట

డాక్టర్ కుర్తకోటి శంకరాచార్యులవారు చేర్చుకొనుట

ఆదివారము 3 అక్టోబరునాడు బొంబాయిలో హిందూమహాసభవారి యాజమాన్యమున డాక్టరు కుర్తకోటి శంకరాచార్యుల (జగద్గురు) వారు మిస్ అరోహా మెటినా హార్డుకౌజిల్ అను ఆంగ్లకన్యను హిందూమతములో చేర్పించి అరుణని నామకరణము చేసిరి.

ఆమె ఆంగ్లేయజాతికి చెందినది. న్యూజీలండు విశ్వవిద్యాపీఠములో యం. ఏ. పట్టముపొంది వచ్చినది. ఆమె యం.ఏ. లో రోమనుల తత్వశాస్త్రమందును, గ్రీకుల తత్వశాస్త్రమందును పరిశోధనలు గావించినది. ఆమె గతసంవత్సర మీదేశమునకు వచ్చెను. కొంతకాలమునకు ఆమెకు హిందూమతము స్వీకరించవలెనని అభిలాష కలిగెను, ఇట్లుండ డాక్టరు కుర్తకోటి శంకరాచార్యులవారిటీవలనే బొంబాయికిరాగా, ఆమె తనను హిందూమతములో చేర్చుకొనుటకై ప్రార్థించుచు, ఆశంకరాచార్యులవారికొకలేఖ పంపుకొనెను, శంకరాచార్యులవారు అందుకు సంతోషముతో ఒప్పుకొనిరి. తదనుసారముగ హిందూ మతదీక్ష ఇప్పించబడెను.

“హిందూ కరణ”మునకు (హిందూమతములో చేర్చుకొనుటకు) సంబంధించిన కర్మకాండయంతయు ముగిసినతర్వాత, డాక్టర్ కుర్తకోటిగారు ఉపన్యసించుచు, ఆమె విషయమంతయు సవిస్తరముగ జెప్పి, హిందూధర్మమునుగూర్చి ఇట్లు చెప్పిరి. “హిందూధర్మముయొక్క అంతరార్థమును సరిగా తెలిసికొనినచో, అది నేడు ప్రపంచమందు వెలయుచున్న మతములన్నిటికంటె ఎక్కువ సమానభావము గలదని గ్రహింపవచ్చును. పైపై మాత్రమే హిందూధర్మ పరిశీలనచేసినవారికి అది కఠినమైనదనియు, దాని ఉన్నత సిద్ధాంతములు కలుగజేయునని తలచబడు ఆనందమును, శాంతియు వెలుపలివారికి లభింపనీయనిదనియు నురభిప్రాయపడుదురు. హిందూమతమునుగూర్చి ఇతరులనుకొనునట్టియు, చాలమంది సనాతన హిందువులుకూడ అనుమానించునట్టియు ఈ అభిప్రాయము తప్పైనది. ఏలననగా, ఈ అభిప్రాయమందు పూర్వమహర్షులును, వైదిక ధర్మాలంబులును పవిత్రతనుగురించి చెప్పియున్న సిద్ధాంతములకు ఉన్నదికొంత లేనిది కొంత చేర్చబడినది; వాటి ఆకారమే కనపడకుండునట్లు వాటిఅర్థము సంపూర్ణముగ త్రిప్పబడినది. అట్లు విపరీతార్థము చేయుచున్న సంగతికూడ వారలకు తెలియనే తెలియదు. కనుక అందరికిని సర్వకాలములకును సరిపోవునదిగ నుండవలసిన సనాతన మానవధర్మము అతిప్రియ స్వభావులైన సనాతన బ్రాహ్మణులచే హిందూస్థానపు హద్దులలోనుండునట్లు సంకోచింపజేయబడినది;

“నిజముగా, హిందూధర్మము అతిప్రాచీనార్య జాతులమతముతో అత్యంతావిచ్ఛిన్న సంబంధముగలదై, ఇతరమతములకంటె చాల సమానభావముగలదియు, ఉదారమైనదియునై యున్నది, ఎందుకనగా, మానవచరిత్ర ప్రారంభమునుండియు, ఆర్యజాతులు అన్ని మానవజాతులకంటె చాల సమానముగ్గి దాపు దనుమాటలేనివై యున్నవి. సెమెటికుజాతుల మొండితనమును గమనించి, దానిని ఆర్యసంతతియగు గ్రీకు, రోముల, క్రైస్తవేతరుల సత్యపరిశీలనమును, సమానోపేతమునవగు వైఖరితో పోల్చిచూడుడు. హిందూస్థానము సరిహద్దువెలుపలి ఉదాహరణమునుబట్టి హిందూధర్మముయొక్క అంతరార్థము ఎంత ఉదారమైనదో మనము జాగ్రత్తగా తెలిసికొనవచ్చును.

న్యాయదర్శనరీత్యా, ధర్మముకేక మతము దాని నాశ్రయించదలచిన వారికందరకును మనశ్శాంతి నిచ్చునదై యుండవలెను. దానిని విరోధించుట స్వార్థపరత్వమగును. స్వార్థపరత్వము ధర్మమునకు విరుద్ధము. సద్వస్తు ప్రయత్నమే మతమును దాని హృదయము. భగవంతుడు రూపెత్తిన మంచితనము. ప్రపంచములో ఎవరైన మంచితనమునకై ఆశించునో, దానిని సాధించుటకు అతనికి అన్నివిధముల హక్కున్నది. కొందరనునట్లు, ఏమతముగాని ఫలానా మతము మంచితనమును సాధించుటకు ఒక్కటే మార్గమని నిర్దేశించుచో, అమంచితనములో భాగస్థుడు కాగోరువాడు అట్టిభాగము పొందగలిగియుండవలెను. అట్టివాడు అందుకు అసమర్థుడను కారణముచే అమంచితనమును పొందనీయబడనిచో అతనిని రానీయకుండ తలుపు బిగించుకొనుటకు కారణమే లేదనుటయే దానికి జవాబు ఎట్లన అతనిశక్తికి సాధ్యమైనంతమంచితనమును పొందుటకు అతనికి స్వాతంత్ర్యముండవలెను, అందరికిని సమాన సామర్థ్యముండదనుట నిజమే అయితే అందరిని సనాతన ధర్మమొసగగలిగినంత ఆనందమును మంచితనమును అలవరచుకొన యత్నించుటకు మనము ప్రోత్సహించుట విధియైయున్నది.

“హిందూధర్మము ఇతరమతస్థులను తనలో చేర్చుకొనుట ఒకపనిగ పెట్టుకొనలేదు. దీనికి కారణము మనమతము సంపూర్ణముగ సమానముపై ఆధారపడి యుండుటయే. ఈప్రపంచములోని గొప్పమతములన్నియు స్వర్గమునకు కొనిపోవు వివిధమార్గములై యున్నవనుమాటను మనము నిరాకరించువారము గాము. కాబట్టి ప్రకృతిచే, ప్రతిహిందువును తుదకు మతములన్నియు సమానములనియు నదులన్నియు ఒక్కటే సముద్రములోనికి చేరునట్లు, పూజలన్నియు ఆఒక్క భగవంతునకే చేరునవియు తలచును. ఈవిషయములో మనమతము అనేక ఇతరమతములతో తులతూగునని నేను చెప్పగలను. అయినను పాశ్చాత్యులెవరైనను మనలో చేరి మనధర్మము శాశ్వతముగా మనకొసంగు ఆత్మానందములో పాల్గొనగోరుచో, మనము చేతులుచాచి స్వాగతమీయవలెను.

“కాని నేనుఒక్క హెచ్చరికమాత్రము చేయవలసియున్నది. మనము హిందూమతములోనికి క్రొత్త సోదర సోదరీమణులను చేర్చుకొనునపుడు ఉప్పొంగిపోరాదు. దానివల్ల ఇంకొకమతముపై జయము సాధించితిమని మనము గర్వపడరాదు. అది మతలక్షణము కానేరదు. హిందూ ధర్మలక్షణ మంతకు ముందేకాదు. క్రొత్తగా వచ్చువారలను మనము మనలో చేర్చుకొనుట సహాయము చేయుటకును మార్గము చూపించుటకును మాత్రమే. పాశ్చాత్యులుకొందరు మనమతములో చేరినందుకు మనము ఉప్పొంగి విజయఘోషలు చేయవలసిన కారణమేలేదు. ఎందుకనగా మనసంఖ్యను హెచ్చించవలెనని మనమెన్నడును ఆతురపడలేదు. మన మతస్థులసంఖ్య కొద్దినుండి నూటికిని నూటినుండి వేయింటికిని, వేయింటినుండి పదిలక్షలకును, తర్వాత అంతకంటె ఎక్కువకును పెరిగినదిగాదు మనసంఖ్య ఎప్పుడు కొద్దిగనుండెనో మనము జ్ఞాపకముంచుకొన జాలియుండలేదు మనమెప్పటికిని గొప్పతెగవారము మనము ఈభూమిపై అన్నిటికంటె అందమైన ప్రదేశములో అనగా మనము ప్రేమించు హిందూస్థానములో సంతోషముతో నుంటిమి. మనలో ఇంకను ఎక్కువమంది చేరుచో, నిజముగా మనము దానిని మరియొక మతముపైగాని తెగపైగాని విజయముగా పరిగణించము. ఎందుకన, మనము వారినందరిని ప్రేమింతుము. మనకు వారిపై అసూయలేదు. మనము కోరునదంతయు వారుమనల హృదయముల నర్థముచేసికొని మనలను గుర్తించినచో, వారుమనలను ప్రేమించగలరని మనకు నమ్మకము కలదని మాత్రమే. మనమువారిని ప్రేమించవలసినదని ప్రత్యేకముగ కోర బనిలేదు. ఏలనన మనమెల్లప్పుడును వారలను ప్రేమించుచునేయున్నాము.

“నా ఉపన్యాసమును ముగించకముందు నేను మనమతములోనికిని సంఘములోనికిని హార్డుకౌజిల్ కన్యనుమరల ఆహ్వానించుచున్నాను. ఆమె ఇకమీద అరుణయను హిందూనామముచే వ్యవహరించబడగలదు. ఆమె అన్నివిధముల సంతోష సౌఖ్యములు అనుభవించుగాకయని నేకాంక్షించుచున్నాను, తనయెడ అగౌరవము చూపునట్టియు, తనభావములకు ఆగ్రహము కలిగించునట్టియు జనులమధ్యలో చేరితినని ఆమె భయపడవలసిన అవసరమేలేదని నేనామెకు నమ్మకము కలిగించుచున్నాను. మన హిందూస్థానములో స్త్రీలయెడ గౌరవభావముగల రోజు లేకపోలేదు. ఎదుటివారియెడ ఆదరముచూపుట మనలో ఇంకను సజీవముగనున్నది. చిన్నతనమునుండి తన మతముగు దానిని వదలిపెట్టితినికూడ ఆమె విచారపడ నక్కరలేదు! ఆమె క్రొత్తగాస్వీకరించిన మతములో ఉత్తమసిద్ధాంతము లన్నియుగలవు ఈక్రొత్తమతము వైశాల్యమునొందిన ఆమెప్రాతమతమే. ధైర్యముతో హిందూస్త్రీగా తనజీవనము గడపుటకై నేనామెను కోరుచున్నాను. హిందూసంఘములోనుండి దానికి ఎల్లప్పుడు ఆనందము కలిగించుచు ప్రయోజనమతిగానుండగలదని నేనాశించుచున్నాను.”

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము

భాషానిలయమునందు ౩౬ వ వార్షికోత్సవ సందర్భమున ౫-౧౦-౩౭ మంగళవారంనాడు డాక్టరు పి, వి రమణయ్యగారి అధ్యక్షతక్రింద కవిసమ్మేళనము జరుపబడెను, తెలంగాణము నందలి పలువురు కవికుమారులకు ఆహ్వానలేఖలు పంపబడెను ఇట్టి కవితాగోష్ఠులు కాకతీయ యుగములందు నూతనోత్సాహముచే దినదినాభివృద్ధి నొందించుచున్న వనుటకు కవిసమ్మేళనమునందు పాల్గొన్న కవుల సంఖ్యయే ప్రబలతార్కాణము ఈపర్యాయము ముప్పదిమున్నురు కవులు తమకావ్యగానముచే సభ్యుల నలరించిరి, కవితావిద్యోత్సుకులై సాహసికులు కొందఱు ముందుకు వచ్చియుండిరి గాని వర్ణవధిఎక్కువ లేకుండెను, కవిశేఖరులుగాని వచ్చిన కుసుమములు నిజముగ ఆఘ్రాతపూర్వములగుటయే గాక వారిభావనా విహంగము నిరుపేకన్న ఉన్నత వాతావరణమునందు విహరించుటగూడ గుర్తింపనర్హమైయున్నది స్తోత్రము ఆశీర్వచనములు వచ్చినకైన లేకుండెను అచ్చుపడకవితా విషయములే కవుల నాకర్షించెను మరొక యుత్సాహకరమైన విషయము సోదరీమణులు ముందంజవేయుట అందుముఖ్యముగ శ్రీమతి ఎల్లాప్రగడ సీతాకుమారిగారు, కోరాడభూషణమ్మగారు, నేమాని భారతీరత్నాంబగారు అయగారును ఎన్నదగినవారు కవిసమ్మేళనమునందు పాల్గొన్నవారిలో రాజ శ్రీ సురవరం ప్రతాపరెడ్డిగారు, రామసుబ్బారాయుడుగారు స్నేహలతా కవితా సరఘూధ్యతులు జటప్రోలు, విమల శేషయ్యగారు, శిరోమణి రంగాచార్యులుగారు రాచకొండ గోపాలకృష్ణయ్యగారు ఉండవల్లి లక్ష్మీరంజనంగారు, భాస్కరభట్ల కృష్ణారావుగారు కాళోజీరావుగారను గజరు మలీరాజ్ శ్రీ వనం వెంకటనరసింహారావుగారు జీ జామువాకవిగారు తమ పద్యములను పంపి యుండిరి

మహాత్మునిజన్మ దినోత్సవం

స్త్రీలు నగరమందు ఖద్దరు విక్రయించుట

౨ అక్టోబరు తేదిన శ్రీ పురం రుక్మిణమ్మగారి యింటిలో జరిగిన ఆంధ్రస్త్రీ సోదరీమణుల సమావేశమునందు మహాత్ముని జన్మోత్సవ మతి వైభవముగా జరుప బడినది సమావేశమును జయప్రదముగా జరిగించుటకు కృషి సలిపిన శ్రీ సరస్వతీబాయి గారి సేవ నిరుపమానముగా నుండెను ప్రార్థనానంతరము శ్రీమతి మాడపాటి మాణిక్యమ్మగారు శ్రీమతి యల్లాప్రగడ సీతాకుమారి గారు మహాత్ముని జీవితమందలి యముఖ్య విషయములను వివరించుచు దేశసౌభాగ్యమునకు, భావి అభివృద్ధికి స్త్రీలెట్టుల సేవ సలుప వలయునో చక్కగా ప్రబోధించిరి శ్రీమతి వృన్నవ కుసుమాకుమారిగారు దేశదారిద్ర్యమునిర్మూలింపజేయుసుదర్శన చక్రము రాట్నమని దాని ప్రాముఖ్యత గురించి ఉపన్యసించిరి శ్రీమతి సరస్వతీబాయి గారు ఖద్దరు గురించి విపులముగా బోధించిరి శ్రీమతి సిరామణిగారు స్త్రీల కర్తవ్యముపై చక్కని ప్రబోధ గీతముల బాడుచు దేశసేవయందు పాల్గొనుటకు ప్రోత్సహించిరి

మంగళహారతి, దైవప్రార్థ నానంతరము సమావేశమునందు పాల్గొనిన ౨౦౦ సోదరీమణులకు చందన తాంబూలముల నొసగబడిన మీదప మధ్యాహ్నము ౫ గంటలకు సభ ముగిసెను

శ్రీమతి నడింపల్లి సుందరమ్మగారు, సరస్వతీబాయిగారు రుక్మిణమ్మగారు అఖిలభారత చరఖాసంఘవిక్రయశాలనుండి ఖద్దరుగైకొని నగరమునందుతిరుగుచు ఖద్దరు విక్రయించుచున్నారు ఇంతవరకు సుమారు ౧౦౦ రూప్యములఖద్దరు విక్రయింప బడినది

౧ వ పుట ౨ వ కాలం తరువాయి

ఈసమయమునందు నవాబు నాజరుయార్జంగు బహదురు నిందితుడు నిజాం రాష్ట్రీయవాసియా? అని ప్రశ్నింపగా శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు ప్రత్యుత్తరమొసగుచు నిందితుడు అదేగ్రామ వతనదారనియు, పట్టేదారనియు, రాజకీయోద్యమ ప్రచారకుడు గ నడిపియు నుండిరి

శ్రీ దామోదరరెడ్డిగారు (ప్రభుత్వ న్యాయవాది) తమవాదన నుపక్రమించుచు నిందితుని జమానతుపై విడుదల గావింపవలయునని కోరబడుచున్నదనియు, నిందితుడిదివరకే జమానతుపై విడుదల గావింపబడియున్నాడనియు తెలిపిరి వీరు నిందితునిపై యొట్టినిర్బంధములు లేవని వాదించిరి భువనగిరి మేజిస్ట్రేటుగారు తమతీర్పునందు "న్యాయస్థానమునందు హాజరుండవలయును"ని శాసించుట విచారణకు వాయిదావేయబడిన ౧౮ వ తేదివాడికొరకేనని యు, భువనగిరినుండి వెడలగూడదని తెలపనియు తెలిపిరి

శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు ప్రభుత్వ న్యాయవాదికి ప్రత్యుత్తరమొసగిన పిమ్మట గా న్యాయమూర్తుల దిగువ తీర్పునొసగిరి —

విజ్ఞాపకుని న్యాయవాదియు, ప్రభుత్వ న్యాయవాదియు హాజరున్నారు వాదములు వింటిమి ఈవిజ్ఞప్తి జాబితా ఫౌజ్దారి ౫౨౪ దఫానను సరించి అర్పించుకొనబడినది నిందితుడు జమానతుపై విడుదలైయున్నప్పటికిని, భువనగిరి మున్సిఫ్ న్యాయస్థానమునుండి యొసగబడిన జమానతు ఆజ్ఞయొక్క భావము విజ్ఞాపకుడు, జమానతు దరఖాస్తునుగూర్చి పరిష్కారము జరుగువరకును భువనగిరియందే యుండవలయునని యున్నట్లు విదితమగుచున్నది జమానతు దరఖాస్తు పరిష్కారమును వారు (మేజిస్ట్రేటు)జిల్లా న్యాయస్థానముయొక్క దేశము వచ్చునంతవరకు ఆపియుంచివారు ఆచరణరూపముగా విజ్ఞాపకుడు తమ యింటియందును నిర్బంధింపబడి యున్నాడని యనుటకు వీలుకలదున్నను, జమానతు ఆజ్ఞయొక్క భావము అతనిని భువనగిరియందుండవలయునని తప్పక నిర్బంధించుచున్నది కావున ౫౨౪ దఫానను సరించి చర్యవహింపుటకు మొదట అతనిని న్యాయస్థానమునందు హాజరుచేయవలసిన ఆజ్ఞనొసగుట అవసరమగుచున్నది కావున ఆజ్ఞయొసగినదేమన అజారు వాద తేదివాడు విజ్ఞాపకునిని ఈన్యాయస్థానమునందు హాజరగుటకు అజ్ఞనొసగ భువనగిరి మున్సిఫ్ న్యాయస్థానమునకు వ్రాయవలసినది ఇంతియగాక మేజిస్ట్రేటు విజ్ఞాపకునిని పోలీసుద్వార పంపవలసిన అవసరము లేదని విశదపరచదలచుచున్నాము

అతనిని స్వయముగా హాజరుఅగుటకు మాత్రము ఆజ్ఞయొసగవలసినది విజ్ఞాపకుని న్యాయవాది తాము స్వయముగానే విజ్ఞాపకుని హాజరుంచెదమనియు, న్యాయస్థానము వారికి అనుమతి నొసగుట మాత్రము చాలునని తెలుపుచున్నారు ఈ విజ్ఞప్తి అంత్య పరిష్కారము వరకు అజారు వాద తేదివాడు పనర్పించుకొనబడవలెను అజ్ఞ యీనాడే పంపబడును"

నేటి విచారణ పగలు ౧౨-౩౦ గంటలకు పూర్తియయ్యెను మరల అజారు వాద తేదివాడు విచారణ ప్రారంభమగును

పురపాలకసంఘ నియోజిత సభ్యులు

హైద్రాబాదు నగర పురపాలక సంఘమునకు రాబోవు మూడేండ్ల కొరకుగా ప్రభుత్వ పక్షమున దిగువ సభ్యులు నియోజింపబడిరి ౧ నవాబురహమతుయార్జంగుబహదురు, మౌల్వి గులాం మహమూదు సా ఖురేషి, ౨ మౌల్వి సయ్యదు యూనుస్ ఆలీ సా ౪, మౌల్వి అబ్దుల్ వాహీదు సా ఆలవి, ౫ సయ్యదుఅలీ సా, ౬ శ్రీ రాయి మనోహరలాల్ గారు, ౭ దివాన్ బహదురు అరావముదుఅయ్యంగారు ౮ శ్రీ రఘునాథమల్ బ్యాంకరుగారు, ౯ శ్రీ లక్ష్మీనారాయణ గుప్త గారు, ౧౦ రాజా ధొండేరాజబహదురుగారు ౧౧ వి కృష్ణయ్యరు గారు,౧౨ వి ఎస్ వెంకటరావుగారు, ౧౩ డాక్టరు చినాయి గారు

మూడు పాయిగాల పక్షమున మౌల్వి సజ్జాదుఅలీ సా, మౌల్వి అబ్దుల్ అజీజ సా మౌల్వి దారాబుచీన యుగారును, సర్ఫెఖాసు పక్షములో రాజా బహదురు వెంకటరామారెడ్డి గారును పాలాయుజంగు స్టేటు పక్షమున మౌల్వి హాదీ అలీ సాను, మహారాజాబహదురు స్టేటు పక్షమున శ్రీగుండేరావుగారును నియోజింపబడిరి

నోటీసు

ది దక్కన్ ఎష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్.

బెజవాడ

శ్రీయుత సత్యనారాయణరెడ్డి పర్సనల్ అసిస్టెంటు డైరెక్టరు జనరల్ ఆఫ్ పోలీస్ "స్నేహనివాస్" రాంకోట్ హైదరాబాదుగారి జీవితముపై మాకంపెనీ జారీచేయుబడిన నెం 46 పాలసీ ఎక్కడనోపోయినట్లుమాకు తెలిసినది యిందువిషయమై ఎట్టి ఆక్షేపణయు యీరోజునుండి ౩౦ దినములలోపలమాకు తెలుపకున్న యెడల మరియొక పాలసీ వారికి యివ్వబడును

బెజవాడ } యస్ గోవర్ధనరావు

[illegible]-10-1937 } [illegible]

క్షామగాథలు

క్రీ. శ. 1921 నుండి 1931 సం వరకు

సామాన్యముగా 1921 నుండి 1929 సం॥ రములకు కొలది సుభిక్షకంతమైనదిగా తెలుపబడ ము. కాని కొంత కాలమునుండి మన రాయచూరుజిల్లాలో దుర్భిక్షము కలిగి యుండినది. ఇటీవల యిచట సంభవించిన కష్టపరిస్థితి గమనింప యీ విషయము ధృవమగును —

సంవత్సరము	దామాషా వర్షము
1331	19 68 అంగుళములు
1332	10 42 ,,
1333	17 56 ,,
1334	17 87 ,,
1335	0 46 ,,
13 6	19 39 ,,

రాయచూరుజిల్లా యీకాలమునందు సుభిక్షకంతముగా నుండినదా? లేక దుర్భిక్షము వ్యాపించి యుండెనా! నిర్ణయించుటకు పైయంకెలు మార్గదర్శకములై యున్నవి 1333, 1336 ఫసలీలో అనావృష్టి యగుటచే క్షామము ఏర్పడెను రాయచూరుజిల్లాయందు ప్రభుత్వము వారిపక్షమున సహాయ కార్యక్రమములు నిర్వహింపబడెను ఈసమయమునందే మిర్చేకు ప్రాజెక్టు, మాన్వి, సింధనూరు, తావర్గెర, కుష్టగి, ముద్గల్, మిర్లిహాళ రోడ్లు నిర్మింపబడెను ప్రాజెక్టుకై ఇంచుమించు రెండున్నరలక్షల రూపాయిలును రోడ్లపై సుమారు ఆరువదిరెండు వేల రూపాయిలును వ్యయమయ్యెను.

మొట్టమొదట సకాలవర్షములు కురియుటచే 1928 సంవత్సరమున పునాసపంటలు బాగుగా వేయబడెను కాని ఆగస్టుమాసమునందు వర్షములు లేకుండుటచే రాయచూరుజిల్లా పంటలకు నష్టముకలిగెను ఇట్లే 1928 సంవత్సరమునందును ఆనుకూలవర్షములు లేకపోవుటచే రాయచూరునందలి పంటలు చెడిపోయెను. 1930 సంవత్సరమునందును పంటలస్థితి యేమాత్రము సంతృప్తికరముగా లేకుండెను ఈ సంవత్సరమున దామాషాగా 20 60 అంగుళముల వర్షముమాత్రము కురిసె సకాల వర్షములు లేకపోవుటచే జిల్లాలోని అధికస్థలములలో పునాసపైరులు వేయబడలేదు పైరులు వేయబడిన ప్రదేశములందు పంట యెండిపోయి నష్టము కలిగెను.

గత ఆయిదు ఆరేండ్లలోను అనావృష్టివలన రాయచూరు జిల్లా పంటలకు యెక్కువ నష్టము కలిగినది, సహజముగ పంటపండుటకై మాన్వియందు ౨౮ అంగుళములు, సింధనూరునందు ౨౫,౩౦ అంగుళములు,లింగ్సుగూరునందు ౨౫ అంగుళములు కుష్టగియందు ౨౦ అంగుళములు, గంగావతియందు ౨౫ అంగుళముల దామాషా వర్షము కురియవలసిన అవసరము గలదని తెలుపబడుచున్నది దీనికి వ్యతిరేకముగా తాలూకాలందు ౧౩౪౦ ఫసలీనుండి ౧౩౪౪ ఫసలీవరకు కురిసిన వర్షవివరము అంగుళములలో క్రిందు ఉదహరింపబడుచున్నది —

తాలూకా	1340	1341	1342	1343	1344
మాన్వి	18 18	17 13	23 33	33 22	13 40
సింధనూరు	16 58	21 30	37 87	27 23	13 65
లింగ్సుగూరు	25 1	24 63	29 85	27 18	14 69
కుష్టగి	18 19	26 80	27 79	27 7	12.69
గంగావతి	24 28	17 70	29 56	32 56	15 36

ఈ అంకెలవలన ౧౩౪౨ ఫసలీ ౧౩౪౩ ఫసలీలలో తప్ప మిగత మూడు సంవత్సరములలోను దామాషా వర్షపరిమాణము యెక్కువనిశ్చయముగానుండెనని గోచరమగుచున్నది ఇందు కొన్ని సంవత్సరములలో పంటలు యెండిపోయినందున, ప్రత్యేకముగా ప్రభుత్వమువారు కిస్తులను వాయిదా వేయవలసి వచ్చెను వాయిదా వేసిన సంవత్సరముల మొత్తములు మాఫీ (రెమిషన్) చేయబడెను ౧౩౪౪ ఫసలీలో పకాలమునందే పునాసపంటలు వేసినను ఆఖారుదాక తుదివరకు వర్షములు లేకుండుటచే పంటలు యేమాత్రము ఫలవంతములుగా లేకుండెను ఈవిషయమును ధృడపరచుచు ప్రభుత్వ సహకార శాఖాధ్యక్షులు ౧౩౪౪ ఫ ఖమామ్ గడువలేని నాటి పరిశీలనా నివేదికయందిట్లు వ్రాసిరి

"గుల్బర్గా ప్రాంతీయ సహకార శాఖోపాధ్యక్షులగు ప్రాభాకరు కేశవయ్యంగారితో సహా నేను రాయచూరు జిల్లాయందు పర్యటనము సలిపితిని అనుమానమునకు రాయచూరు నుండి మాన్వీరోడు వరకును రబ్బీపంటల స్థితి బాగుగానుండెను కాని తమపరి సింధనూరు వరకు గోదుము కినుపక్కలను మైళ్ళదూరము వరకును యేమాత్రము పైరువేయబడని భూములు కానవచ్చెను అక్కడక్కడ పైరువేయబడినపంట యేమాత్రమును మంచిస్థితిలో లేకుండెను ఏమాత్రము పంటయైనను పండజాలునా యను సందేహము గలుగుచుండెను!

ఆర్థిక దుస్థితివలనను, పంటలు పండకపోవుటచేతను ప్రభుత్వమువారు రాష్ట్రమంతటను రూపాయికి రెండణాలవంతున భూమి శిస్తును మాఫీచేసిరి రాయచూరు జిల్లాలోని పైతాలూకాల స్థితిగతులను గమనించుచు ప్రత్యేకముగా ప్రభుత్వము భూమి శిస్తునందు రూపాయికి పదునాలుగణాల వంతులు వాయిదాచేయవలసి వచ్చెను ఈ వాయిదా వేయబడిన మొత్తమును నేటివరకు రైతులు చెల్లించజాలలేదని తెలియుచున్నది పైతాలూకాల రైతులకు సహాయము గావించుటకై సుమారు గ లక్ష ౪౦ వేల రూపాయిలు సహాయ కార్యక్రమములకై వినియోగించుటకు ప్రభుత్వమువారంగీకరించిరి ఇంతియగాక కృషికులకు రెండులక్షల ముప్పదియారువేలరూపాయీలు తకావిరీత్యా యొసగబడెను

గతవత్సరము (౧౩౪౫ ఫసలీ) మాత్రము పంటలు చెడిపోయెనని రైతులు మొరపెట్టుకొనుట వినలేదు కాని యీ వత్సరమున (౧౩౪౬ ఫ) కాలమాన స్థితియు పంటలస్థితియు నదువలేనంత విశ్లేష్టస్థితియందున్నవి ౧౩౪౫ ఫసలీ తీరు ౧౬ వ తేది నుండి ఆబాన్ ౨౬ వ తేదివరకు ౨౦ ౬౧ అంగుళముల దామాషా వర్షము మాత్రము కురిసినది దామాషా వర్షపరిమాణమునం దెట్టి నిశ్చయతగాన్పింపకున్నను సకాలవర్షములు కురియకపోవుటచే యీసంవత్సరపు పునాస పంటలు ఫలవంతముగా లేకున్నవి, ఈ కారణమువనే పశువుల మేతకొరకుగాను ఈ జిల్లా రైతులకు ప్రభుత్వమువారు తకావీరీత్యా ప్రత్యేక ఋణముల నొసగవలసి వచ్చినది

మొత్తముపై రాయచూరు జిల్లా కాలమాన స్థితియు పంటలస్థితియు సంతృప్తికరముగా నున్నట్లు తెలుపుట కేమాత్రమును వీలులేదు ఈ జిల్లానుగూర్చి వాణిజ్య పారిశ్రామిక శాఖ పూర్వాధ్యక్షులును, కార్యదర్శులును నగు కాళిదాసుగారు నుడివిన దిగువ వాక్యములు సమయోచితములును, సత్యసంబద్ధములును నైయున్నవి

"ఇచటి కృషికులు మూడు లేక నాలుగేండ్లలో నొకపర్యాయము కీలతికష్టముపై ఒక టరపంట బాగుగా పండునని ఆశింపవచ్చును"

ఫెడరేషన్ను ప్రతిరోధించుడు

సంస్థాన ప్రజలకు కాంగ్రెసు మహాసభాధ్యక్షులగు పండిత జవహరాలు నెహ్రూగారి హెచ్చరిక

ఝూంసి (టపాద్వారా)

"రాజస్థాన్" స్థానిక పత్రికయందు "ఫెడరేషన్ సంస్థానప్రజల కర్తవ్యము" అను శీర్షికక్రింద పండిత నెహరూగారిటుల వ్రాయుచున్నారు —

సంస్థానప్రజల సమస్యలు నానాటికి తీక్ష్ణములగుచున్నవి దేశమందలి యితర ప్రాంతములవ్యవహార పరిష్కారముతో యీ సమస్య తేటపడగలదని నా దృఢభిప్రాయము కాని మనము ముఖ్యాధారములు, మూల తత్వములు గ్రహించు టత్యవసరము సంస్థానములు, యితర భాగము అన్నియు కలిసియే యున్నవి భారతవర్షము ముక్కలుగా విభజింపబడ వీలులేదు దీనిఖుభత్వ మవిచ్ఛిన్నము దేశమందలి ప్రతివ్యక్తికి సంపూర్ణస్వాతంత్ర్య మేర్పడియుండవలయును అది తప్పక జరుగవలసినది దేశమందలి యొకభాగము బాధ్యతాయుత ప్రభుత్వ సౌకర్య మనుభవించుచుండ రెండవ భాగము దాస్యశృంఖలములతో బంధింపబడజాలదు ఈ భావమే ఫెడరేషన్ నిరోధమునకు ముఖ్యకారణము ఇది కాంగ్రెసు సూత్రము, కాబట్టి దేశమందలి ప్రతివారు దీని సాఫల్యతకై కాంగ్రెసుతో నేకీభవించి కృషి సలుపవలయును

సార్వభౌమత్వ సంధి పత్రముల గురించి చర్చించుచు "అవి పనికిరావు చెత్తలు ఒక శతాబ్దముక్రింద జరిగిన విషయములవి ఆ నాటి నుండి ప్రపంచమునందనేక మార్పులు జరిగినవి కాబట్టి యీ సంధి విషయములు నేటి పరిస్థితులకు అనుకూలించవు" అని విశదపరచిరి

స్థాపింపబడనున్న ప్రజాప్రతినిధి శాసనసభల విషయము చర్చించుచు "సంస్థానములకు ప్రతినిధుల యెన్నికొని బపు అధికారమే లేకున్న అవి ప్రజాప్రతినిధి సంస్థ యెటులనబడును? ఎన్నుకొంబడు ప్రతినిధులే శాసనసభకు బంపబడవలెను ఈ విషయమునందు వారిని మారిముంగించ డిన మేము వారికై ప్రయత్నించెదము కాని అనవసరముగా సమయమును మాత్రము వృధాపరచజాలము అనేక సంస్థానములు తమ నిజమైన ప్రతినిధులను శాసన సభకు బంపవచ్చునని" సూచించిరి

రైతుల బాకీలవసూళ్ళ నొక సంవత్సర మాపుట

మద్రాసు ప్రభుత్వమువారిచర్య

మదరాసురాష్ట్రములో ప్రభుత్వమువారు ఋణభారపీడితులగు రైతులకు సహాయము చేయదలచి, అందుకు సమగ్రమైన విధానము సరిగా ఆలోచించిగాని నిర్ణయించుటకు వీలు లేనందున, ఈలోగా రైతులు చెల్లించవలసిన బాకీలు ఒక సంవత్సరమువరకు వసూలుచేయుటకు గాని, అట్టిబాకీలవిషయమై న్యాయస్థానములలో వ్యవహారములను జరుపుటకుగాని, వీలులేకుండ ఒక చిత్తుచట్టమును తయారు చేసినారు త్వరలో ఇది మదరాసు అసెంబ్లీలో ప్రవేశపెట్టబడగలదు ఇదిఅమలులోనున్న కాలములోను అవసరమనితోచినచో ప్రభుత్వమువారు దీనిని రద్దుచేయవచ్చును, మరియొక సంవత్సరము అవసరమైనచో దీనికాలమును ఎక్కువచేయుటకును అధికారముపొందబడుచున్నది. రైతుకు వచ్చుఆదాయములో ముప్పాతికభాగము అతనిభూముల వల్లనే వచ్చెడియెడలను, భూములయందు రైతుకు విక్రయాధికారమున్నయెడలను, అట్టిరైతుకే ఈచట్టము వర్తించును, రైతుల చెల్లవలసినభూమిశిస్తులు, పన్నులు సిస్తులు సంవత్సరము ౧౦౦ నాలుగువందలరూపాయలకు మించనిచో రైతే ఈచట్టమునుండి సహాయము పొందనర్హుడు

ప్రభుత్వములారికి చెల్లవలసిన శిస్తులు, బాకీలు, పన్నులు, అప్పులు సహకార సంఘములకు, భూమి తనఖాబ్యాంకులకు జాయింటుస్టాకు బ్యాంకులకు చెల్లవలసిన ద్రవ్యము, ౧౯౩౫ సం జూను ౩౦ వ తేదీకి పిమ్మట యివ్వ లేలిన రెంటు బాకీలు ఈ చట్టముక్రిందికి రావు

ఈచట్టము అమలులోనున్నంతకాలము రైతులమీద బాకీలకై ఎట్టివ్యవహారములుగానిజరుపకుండ చేయబడుటయేగాక, ఇప్పుడు విచారణలోనున్న దావాలు, వ్యవహారములుగూడ ఎంతవరకుజరిగినవి అంతవరకే ఆపబడునట్లు చేయబడినది

ఋణదాతలకు ఈలోగా నష్టముకలుగునట్లు రైతుస్థిరాస్తిని లేనినిగాని అన్యాక్రాంతము చేయుటకు అధికారముండదు రైతులవద్దనుండి బాకీలను వసూలుచేయజాలని భూస్వాములకు ప్రత్యేకసౌకర్య మొసగుటకై వారలనుగూడ రైతులనుగా భావించి యీచట్టములో రైతులకొసగబడిన సౌకర్యములనే యొసంగుటకును, న్యాయస్థానములకు చాలునని తోచినయెడల అంతకంటె తక్కువ సౌకర్యములుగాని ఒసగుట కధికారమీయబడినది

ఈచట్టమును అమలుపరచుటకును, ఈచట్టముచే జనించిన వ్యవహార పరిష్కారమునకును తగినఅధికారములను ఏర్పాటుచేయుటకు ప్రభుత్వమువారి కధికార ముండును.

యిష్తెహారు

యిష్తెహారు మహాశమా నజామతు ఆబుకారి ముహాలికు మహారూస సర్కారుఆలీ తా॥ ౧౩౪౭ ఫసలీ ౧౩౪౭ సాలు

అమదనీ ఆబుకారీ జాగీరాతు బాబతు సర్ ౧౩౪౭ సాలుయొక్క మూడు సేమాహీకాలు యిదివరకు ఆలల్ హిసాబు యివ్వబడినవి. యిప్పుడు మవుజాహాకీకి లెక్కలుకూడ తయారుఆయివున్నవి. కావునఅందరుజాగీరుదార్లు వ మశ్హదార్లను కోరుట యేమనగా వారలు తమతమ మవుజాల ఆమదనియొక్క లెక్కలు తారీఖు ౭-౮ వ ఆజూరున్న ౧౩౪౭ సాలు యీ మహాశమాకు దయచేసి లేక తమదిక్కునుంచి మరియెవ్వరివయిన పనిచేయువారలను పంపించి పరిచూచుకొగలరు మరియు యేయి లాకాల లెక్కలు సరిచూచుట అయ్యి చెక్కులు వ్రాయబడినవో వానినికూడ తీసుకోగలరు. మిగిలిన చెక్కులయొక్క తక్సీము లెక్కలు ముకమ్మలు జాంచు అయినతరువాత ౨౦ ఆజూరు సన్ ౧౩౪౭ సాలు మొదలుకొని ౨౭వ ఆజూరువరకు చేయబడును ఫక్తు.

మదదుగారు నాజం
ఆబుకారి సేగే జాగీరాత్

తకావీ ఋణములకు వడ్డీలా?

వెంటనే చెల్లించకున్న పశువులను భూములను వేలము వేసెదమని రైతులను బెదిరించుటు

శివరాజు స్టేటు రైతుల దురవస్థ

(ఒక విలేఖరి)

[illegible]

ఈగ్రామము శివరాజ ధర్మవంతు జాగీరులో చేరినది. [illegible] వర్షములు లేనందుచే పంటలు [illegible] కలిగినది. [illegible] భూమి [illegible] రైతులు [illegible] భూమిపన్ను ను ప్రతిసంవత్సరము యివ్వలేకుండ [illegible] సంవత్సరములు [illegible] తకావీగా రైతులకు ఋణములు [illegible]

ఇప్పుడు తకావి ఋణములకు వడ్డీలతో సహా చెల్లించవలెనని రైతులు నిర్బంధింపబడు చున్నారు. [illegible] ఋణములు చెల్లింపకున్న [illegible] గ్రామమునకు వచ్చి వెంటనే ఋణములను చెల్లించకుంటే పశువులను భూములను, పశువులను వేలమువేసెదమని బెదిరించుచున్నారు. జాగీరు [illegible] రైతుల [illegible] న్యాయము కలిగించెదరని రైతులు వచ్చుచున్నారు.

గ్రంథాలయ స్థాపన

(ఒక విలేఖరి)

[illegible]

[illegible] గ్రంథాలయము [illegible] గ్రంథములను, పత్రికలను [illegible]

ఆంధ్ర రైతు సంఘము

గ్రామస్థులకు [illegible] సమస్యలను గూర్చి విచారించుటకు "ఆంధ్ర రైతుసంఘము" స్థాపింపబడెను. [illegible] రైతులును [illegible]

గ్రామ సుధారక సమితి స్థాపన

గ్రామ ప్రముఖుల కృషి.

(ఒక విలేఖరి)

[illegible]

గ్రామప్రముఖులగు శ్రీ [illegible], [illegible] ఇబ్రాహీం, [illegible] రామకృష్ణారెడ్డిగారలు, [illegible] ఈగ్రామమును అభివృద్ధి విధానముపై సమీపించుటకు "గ్రామ సుధారక సమితి"ని స్థాపించుటకు [illegible] సమితిస్థాపన గురించి వారి అభిప్రాయమును తెలుపుటకై [illegible] గ్రామ ప్రముఖులతో సంప్రతించి [illegible] సమితిని స్థాపించుటకై [illegible] కలిగించిరి

దేవునివద్దనుండి వరముగా దిగబడిన

రెండు రత్నములు

పుంసత్వఖర్జూరము

అమృత తిల

నపుంసకత్వముచే ప్రాణవాయువు [illegible] పుత్రసంతానము పొంది [illegible] ఖర్జూరము [illegible] అమృత తిల [illegible] ఒక సారి [illegible] వాడిచూడుడు [illegible] దినములకు అమృతతిల [illegible] పోస్టుఖర్చులు వేరు

రాజవైద్య H M.కమాలోద్దీన్

[illegible] (చిత్తూరుజిల్లా)

నిజాం రాష్ట్రములో వాక్ రచనా స్వాతంత్ర్యము

పత్రికాభిప్రాయములే అనుమానింపబడునపుడు పరిజ్ఞానపత్రిక లెట్లుండగలవు?

రాజకీయసభ, రాజకీయ పరిణామములు కలుగునని యనుమానములు కలిగించు సభల పమావేశపరచుటకు [illegible] అ జ్ఞ అ వ న ర వ ని గ ష్టి గ తె వ ల వ వి స్త రిం పబడినది ఇది రాజకీయేతర ప్రతిసభకన్వయింపబడుటవలన గ్రామోద్ధరణమునకు బూనుకొనిన ఆంధ్ర మహాసభ సమావేశములు విద్యా ప్రచారమునకు కంకణము ధరించిన ప్రజాపక్ష విద్యామహాసభ లాపివేయబడినవి. ప్రభుత్వమును అభినందించుటగూడా దీనివలన నిరాకరించబడినవి.

నిజాం లో అసహాయోద్యమ ఫలితములు యీ రాష్ట్రమునందు ప్రసరింపజేయుటకు కల్పింపబడిన ఈ అడ్డు పరిస్థితులుమారినను యింకను అమలునందుంచుట హాస్యాస్పదము. ప్రభుత్వాధికారులు పత్రికాస్వాతంత్ర్యమునకు చుట్టు ముండ్లకంచెల పెట్టించి నిరుత్సాహపరచుటయు, అనవసరముగా లాంగ దీయుటయు అమలునందు గలదు ప్రభుత్వమువారు పత్రికలయెడ ఆదరభావముచూపిన ప్రభుత్వము వారికి విరివిగా ధనము వెచ్చించి నను సలుపగాని కార్యములు— విద్యావ్యాప్తి, దేశభక్తి, రాజభక్తి — నెరవేరగలవు.

ప్రభుత్వమువారు పత్రికలలో అనేకములకు అనాలోచితముగా ధనసహాయము మొనర్చుచున్నారు దీనివలన పత్రికా స్వాతంత్ర్యము లరికట్టబడుచున్నవి.

పత్రికలకు ఆర్థిక సహాయముకన్న నైతికసహాయ మత్యవసరము.

రాష్ట్రమందలి ప్రకటనశాఖ క్రమక్రమముగా సామాన్య దైనిక విషయముల నేకరించు సంస్థగా గలదు స్థాపనమునుండి నేటివరకది యేదియు చెప్పుకోదగిన కార్యము సలుపలేదనవచ్చును బ్రిటిషు ప్రాంతమందలి యీసంస్థలు ప్రత్యేకమంత్రుల ఆధీనమున ప్రజాభిప్రాయముల గమనించుచు తనను గుణ్యముగా పరిపాలనా నిర్వహణను జరిపింపబడుచున్నది

పత్రికల అభిప్రాయములే అనుమానింపబడుచున్నపుడు విమయ పరిజ్ఞానపత్రికలుగు పత్రికలెట్లుండగలవు.

[illegible]

మనోహరమైన తలవెండ్రుకలకొరకు

KAMINIA OIL

అసమానమైనది

R 1/- (రిజష్టర్డు)

జానివెంబడి సూచనల ప్రకారము దీనినుపయోగించి మీ తలకట్టుయొక్క అభివృద్ధిని గమనింపుడు కామినియా పట్టినూనెపలెగాక, వెండ్రుకలకు ఆహారముగా పనిచేయును.

మూడు సీసాల ఖరీదు 2—10—0 పోస్టేజి ప్రత్యేకము

అర్థనా పంపినయెడల ఉచిత సాంపిల్

ఓటో దిల్ బహార్ (రిజష్టర్డు)

హృద్యమైన సుగంధద్రవ్యము

ఎల్లప్పుడు దీని నుపయోగించుటచే మీమనస్సు ఆనందముగాను, శాంతముగాను యుండును. ఒకచుక్క మీపరిసరములను స్వర్గతుల్యముగాజేయును.

ఓటో మే బ్లూం (రిజష్టర్డు)

సుగంధ పుష్పములనుండి తయారుచేయబడిన అతిమనోహరమైన అత్తరు

పావు ఔన్సు సీసా 1—4—0 ఒక డ్రాంబుడ్డి ధర 0—12—0 వి.పి చార్జి వేరు

ఎట్టి ఉచితసమూనాకైనను 0—2—0 బిళ్ళలు పంపుడు

ది ఆంగ్లో ఇండియన్ డ్రగ్ కెమికల్ కంపెనీ బొంబాయి 2

వేచియుండుడు! వేచియుండుడు!

ఫిలిం రికార్డులు

హచ్చిన్సువారి అమోఘమైన రికార్డులు

"తెలుగుభాషలో"

కృష్ణలీలలు	గగ్గయ్య, రామతిలకం, మాస్టర్ రాజేశ్వరరావు
మాయాబజారు	మిస్ శాంతకుమారి, మిస్టర్ ఎ.వి లక్ష్మణస్వామి
కనకతార	మిస్ కమలకుమారి
ద్రౌపదీ వస్త్రాపహరణము	సిద్ధమైనది

మనోరంజకములగు పాటలు యీసెట్టులయందున్నవి.

వివరములకు:—

బి జి. చిపల్లి

[illegible], హైదరాబాదు, [illegible].

ఒక సారిమా దుకాణమునకు వచ్చి పరీక్షింపుడు

PATANGAY BROS HYDERABAD DN

నోటు — ఉత్తర ప్రత్యుత్తరములకు జవాబుకోర్టు లేక ఒక అణా టికెటు పంపవలసినది

పతంగే బ్రదర్సు

స్త్రీపురుషులకు, బాలబాలికలకు పలురకములలో వివిధ సైజులందు కుట్టిన బట్టలు దొరకును

సాలార్ జంగ్ బిల్డింగ్

హైదరాబాదు-దక్కన్.

బ్రాంచి

గవర్నమెంటు బిల్డింగు నం [illegible] పురాన పైలుబజారు

సికిందరాబాదు.

[illegible]

అదెంతబలమో!

"నువ్వులు పిడికెటబట్టి నూనెపిండు కొని అన్నంలోవేసుకొనే వాడుట మా తాతగారు" అంటూ పాతకాలపువాళ్లు చెపుతూవుండేవారు అది సత్యమో అసత్యమో మనం చూడలేదుకాని ఆ యకష్టంచేసే పూర్వులు మాత్రం గట్టిగావుండేవారన్నదిమాత్రం ఒప్పు ఒప్పుకుంటాము

[illegible] అమృత [illegible]

అమృత అన్ని మందుషాపులలోనను దొరుకుతుంది

కేసరికుటీరం

ఎగ్మూరు – మదరాసు

గవర్నమెంటువారిచే రిజష్టరుచేయబడిన

యూనాని వైద్య సారము

ఈ గ్రంథమున [illegible] వ్యాధులు [illegible] చికిత్సలు [illegible]

రాజవైద్య H M కమాలోద్దీన్

[illegible] (చిత్తూరుజిల్లా

SAHARA TRADE MARK GUARANTEED BLADE

గురుహాంయు ద్వరావలన వంచితో వెలువడును.
—గో. ప. సం.

గోలకొండపత్రిక

ఈశ్వరనామ సం॥ర ఆశ్వీయుజ శు॥ ౫

సోమవారము

రక్షకశాఖ నివేదిక.

[illegible]

ఆదాయ వ్యయపట్టిక.

[illegible]

మన సంస్థాన ప్రతిపత్తి: రాష్ట్రీయుల విధి

ఫెడరేషనులో చేరు సమస్య పరిష్కార మైనదా?

రాజా శ్రీ కిషనుగారి పత్రికా ప్రకటన

[illegible]

౧౩౪౭ ఫ. ఆయవ్యయ అంచనా

భూమ్యాదాయము	౩,౨౫,౦౦,౦౦౦
అడవులు	౧౪,౨౦,౦౦౦
సుంకపుశాఖ	౧,౦౫,౬౦,౦౦౦
అగ్గిపుల్లలపై సుంకము	౧౦,౦౦,౦౦౦
చక్కెర పన్ను	౧,౦౦,౦౦౦
సిగరెట్ల పన్ను	౫౦,౦౦౦
ఆబ్కారి	౧,౭౦,౦౦,౦౦౦
గంజాయి, నల్లమందు	౧౪,౦౦,౦౦౦
కుసుంబ (స్టాంపు)	౨౦,౯౦,౦౦౦
రిజిస్ట్రేషన్	౩,౩౦,౦౦౦
గనులు	౪,౦౦,౦౦౦
[illegible] పన్ను	౩,౦౦,౦౦౦
మోటారుపన్ను	౨,౦౦,౦౦౦
విరాళ వసూలాబడి	౨౯,౧౭,౦౦౦
వడ్డీలు	౨౯,౯౮,౦౦౦
టంకశాల	౮౦,౦౦౦
పేపరుకరెన్సీ (నోట్లు)	౨౨,౨౮,౦౦౦
మాంటకము	౧౦,౦౦౦
తపాలశాఖ	౧౪,౫౦,౦౦౦
ఆస్పత్రిశాఖ	౩౦,౦౦౦
రైల్వేలు	౧,౨౨,౦౦,౦౦౦
విద్యుచ్ఛక్తి	౧౦,౨౯,౦౦౦
టెలిఫోను	౨,౨౫,౦౦౦
ఇతరములు	౨,౬౦,౦౦౦
మొత్తము	౭,౯౦,౧౭,౦౦౦

[illegible]

ముక్త్యరంజొంజనదిన మహోత్సవము

[illegible]

సైతక్‌లో ప్రాచీన నగర శిథిలములు

[illegible]

నగరరక్షకశాఖ—మోటారులకు నెంబరులు వాయిదాలు

[illegible]

(౧౯ తేదీ వరకు కలం తరువాయి)

(నల్ల శాఖ)

[illegible]

సంస్కృత నమూనాలు

[illegible]

"స్టార్ ఆఫ్ ఇండియా"

[illegible]

కూకర్ చూక్

అమెరికా దేశమందలి "క్లూక్లాక్సు" వంటి జపాను దేశభక్తుల రక్తపాతక సంఘము

[illegible]

—పరాగ్

ఫెడరేషను సమీపించినది

వైస్రాయిగారి ఆశ

[illegible]

భారత దేశ దారిద్ర్యము

[illegible]

"Poverty and kindred economic problems of India"

[illegible]

కలరా　　కలరా

భయములేదు　　భీతిజెందకుడు

కలరాకు దివ్యౌషధము

విక్టర్ డ్రాప్సు మిమ్ము కాపాడగలదు.

గ్రహణి, అతిసారము, కలరా రక్తవిరేచనములు, కడుపుబ్బరములు అజీర్ణము వాంతులు మొదలగువాటిని తప్పక కుదుర్చును. రెండు మూడు మోతాదులు పుచ్చుకొనినచో కలరావలన కలుగు వాంతిభేదులు కట్టును. అనేకులు మా విక్టర్ డ్రాప్సును ఉపయోగించి ప్రాణములు కాపాడుకొని ఆరోగ్యవంతులైయున్నారు. కలరా వ్యాధులకు వాడబడుచుండు ఔషధములలోకెల్ల మా విక్టర్ డ్రాప్సు ప్రశస్తమైనదని డాక్టరులు పొగడియున్నారు. మరియు అన్ని ఋతువులవారికి నిర్భయముగా వాడవచ్చును.

సోల్ ఏజంట్లు. విక్టర్ అండు కో
పెద్దగడియారం హైదరాబాద్ దక్కన్
దవాఖాన, విక్టర్ అండుకో
సుల్తానుబజారు

బీజ్ బంద్

మద్రాసు ఆర్య వైద్యాశ్రమంవారి ప్రసిద్ధి కెక్కినమందు.

నీరయిన వీర్యమును గట్టిపరచును నపుంసకత్వమును తొలగించును. సంసార సుఖమునిచ్చును. సంతానవంతులగ చేయును.

20మాత్రలసీసా 1కి రు 2-8-0 వి.పి చార్జివేరు

ఆంధ్ర శ్రీకంపెని

నెం. ౨౩౦ సుల్తానుబజారు
హైద్రాబాదు-దక్కన్

సీగ్వాబ్సు ఎగ్ స్పెసిఫిక్

ట్రేడ్　　మార్కు

మలేరియా ఇన్‌ఫ్లుయెంజా

మొదలైన జ్వరములకు

సాటిలేని ఔషధము

"సీగ్వాబ్సు ఎగ్ స్పెసిఫిక్" యొక్క పలుకుబడియు, అమ్మకమును ప్రోలివాడి సాక్ష్యమువల్లగూడ ఒప్పుకొనబడినది.

యం హెచ్ డబ్ల్యు. హౌవర్డు
ఐ సి యస్. హైకోర్టు బొంబాయి.

క్వాలిఫైడ్ కెమిస్టులు　మ్యాడనునన్సు & కో　బొంబాయి

టెలిగ్రాం జీవక్　　ఫోన్ 28

ఆర్. ఆర్. జీవక్‌లాల్

జనరల్ క్లాతు మర్చంటు

దసరా దీపావళికి క్రొత్తస్టాకు వచ్చియున్నది

అయ్యా,

మావద్ద బొంబాయి, మద్రాసు, బనారసు, కోయంబుత్తూరు, కంకాయతు, జపాను ఫ్యాన్సి అనేకరకములు గలవు

ఒకసారి దయచేయుడు ధర భేదమున్నయెడల సొమ్ము వాపసు చేయబడును

పత్తర్‌ఘట్టి హైద్రాబాదు దక్కన్

మ.ఘ.వ. నిజాంస్టేటు రైల్వే

1937 దీపావళి సెలవులకు

సగము తగ్గింపు

దీపావళి సెలవుల సందర్భములో తగ్గింపు చార్జి రిటర్న్ టిక్కెట్లు 23 అక్టోబరు 1937 శనివారమునుండి 4 నవంబరు 1937 గురువారమువరకు (రెండురోజులు కలుపుకొని) యివ్వబడును. ప్రయాణమును 14 నవంబరు 1937 ఆదివారము అర్థరాత్రివరకు పూర్తిచేసుకొనవలయును.

1 మరియు 2 తరగతుల ఎంతదూరమునకైన ఒక ప్రయాణపు టిక్కెట్టు ధరకు 1⅓ వంతు, 3 వ తరగతికి అన్ని బండ్లలో ఎంతకాలమునకైన ఒక ప్రయాణపు టిక్కెట్టుధరకు 1½ వంతు "మామూలు ప్రకారము ప్రయాణము" టిక్కెట్లుగూడ 23 అక్టోబరు 1937 నుండి 4 నవంబరు 1937 వరకు (రెండురోజులు కలుపుకొని) యివ్వబడును.

ఒక్కొక్క రేటుమీద అడ్డులేని ప్రయాణమునకు చార్జీలు:-

3 వ తరగతి	రు 5
2 వ తరగతి	రు 15
1 వ తరగతి	రు 30

జాగ్రతగల ప్రయాణికుడు బాధ్యతనువహించడు

ప్రయాణము చేయునప్పుడు రొక్కమును వెంటనుంచుకొనుట బాధాకరమును అపాయకరమునైయున్నది నిర్విచారముగా ప్రయాణము చేయదలచిన యెడల

సెంట్రల్ బ్యాంకుయొక్క ట్రావెలర్సు చెక్కులను ఉపయోగింపుడు

అవి,—

1 నష్టము కలుగకుండ కాపాడును
2 [illegible]
3 25,50 100 రూపాయిలు [illegible]
4 [illegible]

కాస్టోఫీన్: క్యాస్టర్ ఆయిల్ చాకొలేట్సు

[illegible]

CASTOPHENE
CASTOR OIL CHOCOLATES

బలవపురాతి నున్నము

యొక్క ప్రఖ్యాతి దాని మంచితనమనే అద్దములో గానవగును

బలవపురాతి నున్నముచే వేయబడినకప్పు తక్కువలోతక్కువ నూటికి ౩౦ వంతులు చౌకపడును.

ఘట్టితనము మరియు కట్టడపు సౌకర్యములలో నూరురెట్లుయెక్కువ మా గోదాములో చూచి పరీక్షించుకొనవచ్చును.

1 కప్పుమీద నీర్ని నిలిచి చూడుడు 2 జరుపునేని చూడుడు.

హైదరాబాదు మార్బుల్ వర్క్సు
హైద్రాబాదు-దక్కన్

అజీర్ణ శూలాలకు అమోఘమైన మందు

[illegible]

The only Leading National Bi-weekly of the whole Andhra Desa

గోలకొండపత్రిక

Golkonda Patrika
PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

Volume 12 | HYDERABAD-DECCAN | Number 44

MoNday 11th October 1937

ఆందోళనచేస్తే, ఆంధ్రరాష్ట్రం ఏర్పడుతుంది.

ఆంధ్ర ప్రతిష్ఠ పునరుద్దీపితం కావాలె.

పూర్వప్రతిభ

ఆంధ్రులు ఐతరేయ బ్రాహ్మణమునందు సయితము పేర్కొనబడియుండుట వలన వంతకుమిక్కిలి పురాతనవంశజు లనుట స్పష్టము. ఆంధ్రులు మున్ముందు కృష్ణాతీర నివాసులుగ నుండి క్రీస్తుశకమునకు కొన్ని శతాబ్దములకు పూర్వమే ఒందరు సమీపమున శ్రీకాకుళమును ప్రధాననగర మొనరించుకొని రాజ్యపాలన మాచరించి, పిదప అమరావతిచెంత ప్రస్తుతము ధరణికోట యని పిలువబడు ధాన్యకటకమును ముఖ్యపట్టణముగ స్థాపించుకొని గోదావరి కృష్ణానదుల మధ్యరాజ్యమువంతయు నాక్రమించి, పిమ్మట కొంతకాలమునకు దక్షిణాపథమునకు, ఉత్తరదేశమునకు క్రమక్రమముగ వ్యాపించి, తుదకు గంగాతీరమున మగధవంశజుల స్థానమగు పాటలీపుత్రమున క్రీస్తుశక ప్రారంభమునకు ౨౦౦ సంవత్సరముల పూర్వము ఆంధ్రసామ్రాజ్య సింహాసన మధిష్ఠించి, భరతవర్షమునకు సార్వభౌములై ౪౬౦ సంవత్సరములు పరిపాలన మొనరించిరి.

కాకతీయుల కదనపాండితి

ఆటుపైన ఓరుగల్లున ప్రవర్ధిల్లిన కాకతీయ వంశజులగు ప్రతాపరుద్ర రుద్రమదేవుల చారిత్రములు సుప్రసిద్ధములు. మరియు బళ్ళారి మండలమున పంపాసరోవర ప్రాంతమున విజయనగరము పాలించి, దిగ్విజయయాత్రల నొనరించి, ఏకచ్ఛత్రముగ క్రీ.శ. ౧౫౨౯ వరకు పాలన మొనరించిన శ్రీ కృష్ణదేవరాయల యశశ్చంద్రికలు ఆంధ్రజాతీయ జీవనవికాస మొనరించెను.

మధ్యయుగమునందలి వేంగీచాళుక్యుల పరాక్రమమును, పల్నాటివీరుల వీరవిహారమును, క్షత్రియపుంగవుల త్యాగమును, నాయకుల నాయకత్వమును, కమ్మవీరుల కదనపాండిత్యమును, రెడ్డిరాజుల కోటవీడు సంకలిత సమరసన్నాహమును, మంత్రిశిఖామణుల మహిమ మంత్రాంగ సమర్థతను, వివిధదేశీయుల దండయాత్రలను తండ్రిలు దాడులనుండి, దోపిడుల నుండి నిరంతర మాంధ్రదేశము రక్షింపబడెను. ఆంధ్రమాత సిగపూవాడని మహాగౌరవ భాజనమై ప విధ భాషారాష్ట్రమాతలలో తలయెత్తుకొని తిరుగుభాగ్యము బొందెను. తద్యశోప్రభలు దిగంత విశ్రాంతములయి ప్రకాశించినవి.

రాజకీయముగ మహమ్మదీయ సామ్రాజ్యము ఆంధ్రభూమి నాక్రమించినను, ఆర్థికముగ ఏనాడు బ్రిటిషుపాలనము ఆంధ్రజాతి నావరించెనో, ఏనాడు చంద్రగిరిరాజా చెన్నపురి ఆంగ్లేయుల హస్తగత మొనరించెనో, ఏనాడాంధ్రదేశము బ్రిటిషుప్రభుత్వమును, హైదరాబాదు నవాబును ఒండొరులు పంచుకొనిరో అదిన మాంధ్రదౌర్భాగ్యదినము. అంతటితో ఆంధ్రము ఛిన్నాభిన్నమై చీలికలయి, ఆంధ్ర కుటుంబము విభాజ్యమై, ఆంధ్ర విజ్ఞానాభివృద్ధి, ఆంధ్ర ఆర్థికాభివృద్ధి, ఆంధ్ర తేజోభివృద్ధి, ఆంధ్ర ఐక్యతాభివృద్ధి, అది యిది యననేల, ఆంధ్రసర్వస్వము దారములేని పండతీరున జారియు తెన్నులేనిదై ఆంధ్రతత్వము ఆంధ్ర సమస్యారూపము దాల్చవలసివచ్చెను.

ఉద్యమశంకుస్థాపన

ఆనాటి యువకుల హృదయకోలాహలము నూతనోత్సాహము స్వతంత్రతాకయ ఫలిత మాయనన్నట్లుగ ఆంధ్ర రాష్ట్రాందోళనము ౧౯౧౩ సంవత్సరమున శ్రీ పుణ్యదినమున గుంటూరులోని యువజన సాహితీసంఘము (యంగ్ మెన్స్ లిటరరీ అస్సోసియేషన్)లోని ముచ్చటలలో లోకాభిరామాయణములో నిదియొక అభిరామాయణమాయెను. శ్రీ కొన్నవిత్తుల గురునాథం, చల్లా శేషగిరిరావు కిష్టకొండోట్లుగార్ల పరస్పర సంభాషణములో దేశములోని రాష్ట్రములు భాషాప్రయుక్తములుగ విభజింపబడవలెననియు, తన్మూలమున ఆంధ్రరాష్ట్రము ప్రత్యేకముగ నిర్మాణము గావింపవలయుననియు తలంచిరి. భాషా రాష్ట్రవాద మాంధ్రులే ప్రారంభించిరనుటకు నిర్వివాదము.

౧౯౧౦-వ సంవత్సరమున కొందరు యువకుల చెట్టునీడ ముచ్చటలలో సత్ప్రశ్నమైన ఆంధ్రసమస్య ౧౯౧౩-వ సంవత్సరమునకు మహాసభారంగమున చేరగలిగెను. అజ్ఞాతవాసములలో, భావపరంపరలలో, ఊహాగానములలో, పత్రికావ్యాసములలో నున్న ఆంధ్రసమస్య మహాసభా మూలముగ నొక శక్తివంతమైన యుద్యమమాయెను.

తర్వాత ౧౯౧౭-వ సంవత్సరములో అనిబిసెంటు అధ్యక్షతను కలకత్తాయందు జరిగిన భారతజాతీయ మహాసభ (కాంగ్రెసు) బాలగంగాధరతిలక్ గారి ఆదేశానుసారము ఆంధ్రుల భాషాప్రయుక్త రాష్ట్రవాదము న్యాయమని గ్రహించి, కాంగ్రెసునిర్మాణమున ఆంధ్రజిల్లాలను ప్రత్యేకరాష్ట్రముగ విభజించి, ఆంధ్రుల కర్హస్థాన మొసంగెను.

ధర్మసూత్రము

౧౯౧౮-వ సంవత్సరమున భారతదేశ రాజ్యాంగ సంస్కరణల విచారణకు విచ్చేసిన మాంటెగ్యూ ఛమ్స్‌ఫర్డులకు ఆంధ్రరాష్ట్రవాంఛను అర్హతాస్థానమును తెలియజేయుచు, ఆంధ్రమహాసభ తరఫున విజ్ఞాపనము సమర్పింపబడెను. ౧౯౧౮వ సంవత్సరము ఇంపీరియల్ కౌన్సిలులో శ్రీ బి.యన్.శర్మగారు ఆంధ్రరాష్ట్ర తీర్మానము నుపపాదించిరి. ఆంధ్ర మహాసభతరఫున ఇంగ్లాండుకు రాయబార మంపబడెను. శ్రీ మోచర్ల రామచంద్రరావుగారు జాయింటు పార్లమెంటరీ కమిటీవారికి ఆంధ్ర రాష్ట్రవిభజన మవసరమని ప్రత్యేకవిన్నపము నొకదానినొసంగిరి. ౧౯౧౯వ సంవత్సరమున వెలువడిన మాంటుఫర్డు నివేదికలో భాషారాష్ట్రవాంఛ న్యాయమని అంగీకరింపబడి, ౧౯౧౯వ సం॥ ఇండియా శాసనములో ౫౨ (ఎ) సెక్షను క్రింద రాష్ట్రవిభజన కవకాశము కల్పింపబడెను.

౧౯౨౭వ సంవత్సరము భారత శాసనసభలో శ్రీ జయంతి రామయ్యగారు ఆంధ్రరాష్ట్ర తీర్మానము నుపపాదించిరి. ౧౯౨౮వ సంవత్సరమున సైమన్‌సంఘము రాజ్యాంగ విచారణకు వచ్చినది. ఇండియాగవర్నమెంటు రాష్ట్ర పునర్విభజన విషయములో తమ తటస్థ భావమును వెలిబుచ్చుచు రాష్ట్రశాసనసభాభిప్రాయ మవసరమని సైమన్‌సంఘమునకు పంపిన నివేదికలో వ్రాసిరి.

విభజన అవసరము

ఈవిధముగ ఆందోళన మొనరించుచున్న రాష్ట్రవాంఛ యెంత వాంఛనీయమును! అర్హమును! సజీవమునైయున్నదో గమనింపదగును. ఆంధ్రులు వైజ్ఞానిక, సారస్వతచరిత్రలు ప్రజ్ఞావిశేషములను గలిగినవారేగాక, నేటికిని భారతదేశమున జనసంఖ్యలో నాల్గవస్థానము నాక్రమించుచున్నారు.

కాని, ఆంధ్రులలో రాష్ట్రమునకై కలుగవలసినంత ఆందోళనము ప్రబలలేదు. హృదయావేదన కలుగలేదు. సామాన్యమగు నాందోళనముతో చాలదు.

ఇప్పటికైనను ఆంధ్రులందర ఏకకంఠముతో ఆంధ్రరాష్ట్రము నాకాంక్షించుచున్నట్టి హృదయావేదన బయలుదేరవలెను. సైమన్ ఇదివరలో ఆంధ్రరాష్ట్రసమస్య తీవ్రాందోళనముగ గన్పించదనినాడు. అంత ఆందోళన కల్పించినను మనము రాష్ట్రమును బడయలేకపోయితిమి. నేటులు గాదు. అధికతర తీవ్రసంచలనము గావించవలెను. అటు శాసనసభలలోను ప్రభుత్వముద్వారాయును ఇటు ప్రజా ప్రబోధములలోను సంచలిత మొనరింపవలెను.

ఆంధ్రప్రజల విధి

ఇట్టి పరిస్థితులలో ఆంధ్రుల కర్తవ్యమేమి? ఆంధ్రవ్యక్తిత్వము విస్మరింపరానిది. విస్మరింపబడనిది.

ఆంధ్రరాష్ట్ర విభజనము కాంగ్రెసు కార్యవర్గము చేతిలోనున్నది. కాంగ్రెసు తన రాజ్యాంగములో నిదివరకే ఆంధ్రరాష్ట్రము నిర్మించినది. మదరాసు రాజధాని శాసనసభలలో కాంగ్రెసుదే బలము ప్రభుత్వము కాంగ్రెస్ మంత్రులది. కాంగ్రెస్ రాష్ట్రములలో మంత్రాంగములలో మంత్రాంగములను కాంగ్రెస్ కాంగ్రెస్ కార్యవర్గమే నడుపుచున్నది. ది ౨౦-౬-౩౭ న వ సందర్భాలలో ఆంధ్రరాష్ట్రీయ మహాసభ సమావేశమై మదరాసు రాజధానిలోని శాసనసభ్యులు వెంటనే ఆంధ్రరాష్ట్ర ప్రయత్నము రాష్ట్ర, ఢిల్లీశాసనసభలలో చేయవలసినదని హెచ్చరించుచు తీర్మానించెను. అందుచే నిక మిగిలినది కాంగ్రెస్ కార్యవర్గము చెన్నరాష్ట్ర మంత్రివర్గమును వెంటనే తీర్మానము నుపపాదించునట్లు చేయుట, గెల్పించుట; మంత్రివర్గమే ప్రభుత్వముగనుక ప్రభుత్వాంగీకారముతో ఢిల్లీ ప్రభుత్వానికి పంపుట, ఢిల్లీ శాసనసభలలోకూడ తీర్మానించునటుల జేయుట ఇండియా ప్రభుత్వాంగీకారమును పార్లమెంటుకు పంపునట్లుచేయుట, ఆంధ్రులు స్వీయరాష్ట్రమును బడయుట ఇవి జరుగవలెను.

శాసనసభలలో ఆంధ్ర రాష్ట్రాందోళనము ప్రారంభించి జయప్రదము గావింపబడుటకు ఏనాడో భాషాప్రయుక్త రాష్ట్రవాదము నంగీకరించిన కాంగ్రెస్ పాలనములో రాజకీయముగ ఆంధ్రులకు రాష్ట్రమొసంగి ఆంధ్రజాతి పూర్వగౌరవ స్థానమున నిలచుటకవకాశ మొసంగిన కాంగ్రెస్ రాజ్యములో ఆంధ్రరాష్ట్రము బడయవలెను. దేశమున నధికతర ప్రబోధము ఆందోళనము జరుపబడవలెను. అందున నాంధ్రరాష్ట్ర సమస్యయే తీవ్రరూపము దాల్చి బెంగాలు విభజనమున వంగదేశీయులు చూపిన ఉత్సాహము జల్లివిరియించి రాష్ట్రమును సముపార్జింపవలెను. ఇప్పుడే ప్రజల ప్రబోధింపవలెను.

ఆందోళన క్రమము

పల్లెపల్లె ఆంధ్రప్రబోధము మొనరింపబడవలయును. అధికారి మొదలు అనధికారివరకు, కృషీవలుడు మొదలు రాజేంద్రునివరకు, ప్రతి పల్లెయందును ప్రతి కుగ్రామమునందును, ప్రతి కుటీరమునందును, ప్రతి బస్తీయందును, గ్రామసభలు, ఫిర్కా సభలు, తాలూకా సభలు, మండల మహాసభలు గావించి జగజ్జేగీయమానముగ ప్రబోధము గావింపవలెను. ప్రతి సభ నుండియు జిల్లాకలెక్టరు, గవర్నరు, గవర్నర్ జనరల్, ఇండియా కార్యదర్శులకు, చట్టసభల సార్వభౌమునకును—

"చారిత్రకముగ క్రీస్తు పూర్వమునుండియు ప్రఖ్యాతిగడించినట్టియు, రాజకీయమున నొకప్పుడు భారతదేశము నేకచ్ఛత్రముగ నేలినట్టియు, విజ్ఞానికముగ ప్రపంచవిఖ్యాతి బడసినట్టియు, ఆర్థికముగ స్వయం పోషకమైనట్టియు, భాషావిషయకముగ స్వతంత్ర సారస్వతమును గలిగినట్టియు, అత్యంత వైశాల్యమును, అధిక జనసంఖ్యయు గలిగియున్న ఆంధ్రభూమిని వెంటనే ప్రత్యేకరాష్ట్రముగ నేర్పరుపవలెనని ప్రభుత్వమువారిని ఆంధ్రులు ఐక్యకంఠముతో తీవ్రముగ నర్థించుచున్నారు."

అను తీర్మానము ప్రతిసభయందును గావించిపంపుడు మహజరుల పంపుడు, రాయబారముల నడుపుడు, ప్రాంతమునగల అధికారులకడకు యాత్రల సాగింపుడు.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారి "ఆంధ్రరాష్ట్రము" ఆంధ్రుల ఆందోళనను సర్వవ్యాప్తము గావించడానికి మూలముగానున్నది. ఆంధ్రరాష్ట్రము ఏర్పాటు కావాలంటే యేయే విధానాల నవలంబించవలసి వుంటుందో స్పష్టంగా విశదీకరించాడు గ్రంథకర్త. ఈపుస్తకాన్ని గ్రంథకర్త మాకు విమర్శనకోసం పంపినా; మేము విమర్శించడం కంటె, పుస్తకంలోవున్న విషయాలను సమీకరించి ప్రకటిస్తేనే పాఠకులకు ఎక్కువలాభం కలుగజేసినవాళ్లమవుతామని తలచి ముఖ్యభాగాలను ప్రకటిస్తున్నాము. ఈవిధంగా ఆంధ్రరాష్ట్రాందోళనంలో మేముకూడా కొంతసేవ జేసినవాళ్లమవుతాము.

ఈ సందర్భంలోనే ఒక విషయం మాత్రం తెలియపరచడం మావిధి. ఈ పుస్తకంలో నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభనుగూర్చి వివరిస్తూ "ప్రభుత్వ నిర్బంధమువల్ల ప్రస్తుతము సభలు జరుగుటలేదని" వ్రాశారు. కాని ఆంధ్రమహాసభలు ప్రతిసంవత్సరమూ వరుసగా ఈరాష్ట్రంలో సమావేశమవుతూనే వున్నాయి. నిరుడు షాదునగరంలో శ్రీ కొండా వేంకటరంగారెడ్డిగారి అధ్యక్ష్యంలో సమావేశమైంది. ఈయేడు త్వరలోనే నిజామాబాదులో సమావేశం కాబోతున్నది. గ్రంథకర్త పునర్ముద్రణలో ఈ పొరపాటును సవరించాలని మామనవి.

ఈ గ్రంథప్రచురణవల్ల గ్రంథకర్త ఆంధ్రలోకానికి తీరని ఉపకారం చేశాడని మానమ్మకం. ఈఉపకారాన్ని సద్వినియోగంచేసికోవడం ఆంధ్రులకూ ఆంధ్రనాయకులకూ విధియై వుంటుంది.

"గోలకొండ"

ఆరవ ఆంధ్రమహాసభ

శ్రీనరసింగరావుగారియాజమాన్యమున

3,4,5, బహమన్ 1347

నిజామాబాదునందు సమావేశమగును

ఆహ్వానసంఘమువారి ముఖ్యసమావేశము.

(స్వకీయవిలేఖరి.)

నిజామాబాదు ౯-౧-౪౭ ఫ

౩౦-౧౨-౪౬ ఫ తారీఖున గంజాయిద్దనున్న ధర్మశాలలో, ఆహ్వానసంఘ సభ్యులను, మరియు ఆంధ్రాభిమానులగు ప్రముఖులను, సమావేశమై జిల్లాలయొక్కయు, స్థాయి సంఘమువారి యొక్కయు, తీర్మానానుసారము శ్రీయుత మందుముల నర్సింగరావు (రయ్యతు పత్రికా సంపాదకులు) వారిని, ఏకగ్రీవముగా మహాసభాధ్యక్షునిగా అంగీకరించిరి మరియు ఈసభను, నిజామాబాదు సమీపమున కంఠేశ్వర దేవాలయమువద్దనున్న శ్రీయుత గోవిందు గౌడు గారి స్థలములో బహమన్ నెల రంజాన్ నెలవులయందు (అనగా) ౩, ౪, ౫ న్న ౧౩౪౭ ఫ తారీఖులలో జరుపుటకు తీర్మానించిరి. శ్రీయుత గోవిందగౌడుగారిని స్థలము నివ్వవలసినదిగా కోరిరి. అంత గౌడుగారు అత్యంత సంతోషముతో స్థలమును అవరణయందు జరుపుకొనుటకు సమ్మతి నొసంగి ఆహ్వానసంఘము వారి కృతజ్ఞతకు పాత్రులైరి. ఇటులీ సమావేశము ముగిసిన తదుపరి పై ప్రముఖులు (గంజ నిజామాబాదు) వర్తక సోదరులతో కలిసి మహాసభ ఉద్దేశముల విశదీకరించుచు, వర్తకులకు మహాసభకు తోడ్పడువిషయమును గురించి మాటలాడిరి. అంత ప్రముఖవర్తకులు కొందరు ౩-౧-౪౭ శుక్రవారము నాడు గంజలోనున్న వర్తకుల నందరిని సమావేశపరచిన బాగుండుననియు, అప్పుడే పైసమస్యా పరిష్కారమగుననియు, ఆహ్వానసంఘ సభ్యులను అంతటిలో కార్యక్రమము ముగించినచ్చిన ప్రముఖులెల్లరు తమతమ గృహములకు తరలెంచిరి.

హమ్మురాబీ కాల మందలి వస్తువుల ధరలు

సు. ప్రతాపరెడ్డి

(క్రీ. పూ. ౨౧౨౩ వ సంవత్సరముల నాటి)

పర్షియాదేశమునకు సమీపములో టైగ్రిసు, యూఫ్రటీసు నదీల మధ్యభాగమునందుండుదేశమును బాబిలోనియా అందురు. ఆదేశమును క్రీ. పూ. ౨౧౨౩లో అనగా నేటికి ౪౦౬౦ ఏండ్లక్రిందట హమ్మురాబీ అను రాజు రాజ్యము చేయుచుండెను. అతడు ౪౩ ఏండ్లు రాజ్యము చేసెను. బాబిలోనియా దేశమువారే మొట్టమొదలు వ్రాతను కనిపెట్టినవారు వారిదేశమందే మొదలు లిపిస్థిరపడెను. వారితో ఆకాలమందు విశేషముగా హిందూ ఆర్యులు వ్యాపారము చేయుచుండిరి. వారినుండియే హిందువులు లిపిని స్వీకరించి దేవనాగరి లిపిగా క్రమక్రమముగా మార్చిరని కొందరు పరిశోధకుల సిద్ధాంతము.

ఏదియెట్లున్నను బాబిలోనియాలో ౪౫౦౦ సంవత్సరములకు పూర్వమే వ్రాయుట విశేషముగా ప్రచారమందుండెను. ఆకాలములో వ్రాయుటకు సాధనములు సరియైనవి లేవందువలన బాబిలోనియావారు మట్టిని తడిపి పలకలుగా చేయుచుండిరి. అవి పచ్చిగా నుండునప్పుడే కట్టెపలకలపై అక్షరముల చెక్కి ఆపలకల మట్టి పలకలపై ఒత్తుచుండిరి. తర్వాత ఆ మట్టిని కాల్చి గట్టిఇటుకలుగా చేయుచుండిరి. అట్టి వ్రాతగల మట్టిపలకలు నేటికాలమున బాబిలోనియా దేశములో త్రవ్వకాలలో బయలుదేరుచున్నవి. వాటినిబట్టి ఆ కాలములోని బాబిలోనియా దేశప్రజల భాషలు, ఆచారములు, వ్యవహారములు, విశ్వాసములు అన్నియు తెలియగలవు.

ఇట్లుండగా క్రీ.శ. ౧౯౦౧ ఫ్రెంచి ప్రభుత్వమువారు పర్షియాలోని "సూసా" పట్టణములో ప్రాచీన వస్తువులకై త్రవ్వించగా ఒక పెద్ద నల్లని స్తంభము బయటపడినది. దానిచుట్టును బాబిలోనియను వ్రాత యుండెను. పరిశోధించుచూడగా దానిలో హమ్మురాబీ రాజు యొక్క శాసనము లుండెను. ఆ శాసనములో ౨౮౨ దఫాలు కలవు. అందు జనుల వ్యవసాయము, వ్యాపారము, బానిసలను గురించిన శాసనములు, వివాహము, దత్తత, వస్త్రపరిశోధనములు, మున్నగువిషయము లన్నియు పూర్తిగా, వివరముగా శాసింపబడినవి.

ఆశాసనముల బట్టి హమ్మురాబీ కాలములో ధరలెట్లుండెనో యని ఇద్దరు ఫ్రెంచి పండితులు పరిశోధించి నిర్ణయించినారు, దానినుండి కొన్నివివరము లిందు తెలుపబడును.

[ఒక పెన్నీ అనగా ఇంచుమించు ఒకఅణా ౧౨ పెన్నీలు ఒక షిల్లింగు రూపాయి అగును. పైంటు అనగా ......౧౨౦టీచంచాలు క్వార్టు ......౦।౦ గ్యాలను

పొందు తూకము అనగా అర్ధసేరు]

వస్తువు	తూకము	ధర
గోధుములు ౧	సేరు	౪ పెన్నీలు
మాలమాస	౧ పైంట్	౪ ,,
ద్రాక్షచెట్లు కల్లు	౧ క్వార్టు	పావు పెన్నీ
గొర్రెతున్న	౧ పౌండు	౪ పెన్నీలు
రాగి	,,	౯ ,,
ఇనుము	,,	౧౧౪ ,, లేక హారు,
దుక్కిటెద్దు	(౧)	౨౨౨ ,, ,, ౧౨ ,,
ఆవు	(౧)	౨౧౬ ,, ,, ౩౪ ,,
గొర్రె	(౧)	౧౪ రూపాయి.
మగ లేక ఆడ బానిస	,,	౧సవరను లేక ౧౩౪౦రూ.
అంగి	(౧)	౧౫ పెన్నీలు
౩౬ చదరపుగజములయిల్లు		౧౪సవరనులేక ౨౧ రూ.
౧ఎకరా సేద్యపుభూమి		౬ మండి ౧౭ ,,

పైవిషయములవలన ఆకాలములో ఇనుము నేటి బంగారమువలె బాలా ప్రియముగా నుండెననియు బానిసలు నేటి గాడిదలవలె అగ్గువగా దొరకుచుండిరనియు విశదమగుచున్నది.

Printed and P G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad, for K Balakrishna Reddy